

గాయత్రీనగర్ 60 అడుగుల రోడ్డులో పారుతున్న మురుగు

మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

అల్లాపూర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ 60 అడుగుల రోడ్డుపై మళ్లీ మురుగు ఏరులై పారుతోంది. చాలా కాలంగా తమను ఇబ్బంది పెడుతున్న మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. రెండు, మూడు నెలలకు ఓ సారి సమస్య తలెత్తడం, తమ ఫిర్యాదుతో సంబంధిత సిబ్బంది వచ్చి పరిష్కరించడం పరిపాటి అయిపోయిందని స్థానికులు వాపోతున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నేడు బీఆర్ఎస్ నాయకులతో కేటీఆర్ సమావేశం

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మియాపూర్‌లోని నరేస్‌గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తెలిపారు. వివేకానందనగర్‌లో శనివారం పార్టీ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. జనాభా పెరగడంతో గతంలో వేసిన డ్రైనేజీ లైను సరిపోక సమస్య వస్తుందని, పెద్దలైన్ నిర్మాణం కోసం అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కొత్తలైను వేయడం ద్వారా వరద నీరు, డ్రైనేజీ నీరు రోడ్డుపైకి, ఇళ్లలోకి రాదన్నారు. కార్యక్రమంలో స్థానికులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.



సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సురవరం సుధాకర్‌రెడ్డి మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు

● సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీలకు తీరని లోటని కూకట్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుధాకర్‌రెడ్డి జీవితాంతం కూలీలు, కర్షకులు, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో మనోచారి, రాజుగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎర్రబెల్లి సతీష్‌రావు

డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో కొన్ని నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతూ రోడ్లమీద ప్రవహించడంతో తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కాలనీలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ.. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. రోడ్డుపై మురుగు, దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రీతి, ఫజల్, ఫరీదా బేగం, లక్ష్మి, రాములుగౌడ్, మాధవరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

విదేశీ వస్తువులను బహిష్కరించాలి



కూకట్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న స్వదేశీ జాగరణ్ మంచ్ సభ్యులు

కూకట్‌పల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): స్వదేశీ వస్తువులను ఆదరిద్దాం.. విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం అంటూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రధాన రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారం స్వదేశీ జాగరణ్ రాష్ట్ర కో-కన్వీనర్ ఈశ్వర్, కూకట్‌పల్లి విభాగ్ సందీప్, రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందన్నారు. ఇతర దేశాల నుంచి వస్తున్న వస్తువులు నాసిరకంగా ఉంటున్నాయని, చైనా, టర్కీ దేశాల నుంచి వస్తున్న వస్తువులను బహిష్కరించాలని కోరారు.

మట్టి గణపతే.. మహా గణపతి..!

మట్టి గణపతులను పూజించడంపై ప్రజలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన

తక్కువ ధరకే విగ్రహాలను విక్రయిస్తున్న నిర్వాహకులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి వేడుకలు చేసుకుందాం చలువ మట్టితో అంటూ రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు భాగ్యనగర ప్రజల్లో మార్పు తీసుకొచ్చారు. తొలిసారి 2011లో పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) దగ్గర 2000 విగ్రహాలను కొనుగోలు చేసి ఒకొక్క విగ్రహం రూ.10కే భక్తులకు విక్రయించారు. ఆ తర్వాత ఏడాది నుంచి 2024 వరకు 1.25లక్షల విగ్రహాలను కుమ్మరుల చేత తయారు చేయించి లాభాపేక్ష లేకుండా రోటరీ క్లబ్ ప్రతినిధులు భక్తులకు మట్టి గణపయ్యలను అందజేశారు. ఈ ఏడాది 2025లో మాత్రం అపార్ట్‌మెంట్స్, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో మట్టి గణపయ్యలను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

మట్టి గణపతులపై విస్తృత అవగాహన

పర్యావరణ పరిరక్షణ-మనందరి బాధ్యత! గంగ కన్నీరు పెడితే గణపతికి బాధ కాదా! అనే అంశాలను పిల్లలు, ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిగేలా చేశారు. 2012లో తయారీ ధరలకే భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీని ప్రారంభించారు. ఈ ఏడాది రూ.35 నుంచి రూ.25,000 వరకు ఉన్న విగ్రహాలను తయారు చేసి భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది చిన్నవి 35వేలు చేయించగా.. ప్రధానంగా అపార్ట్‌మెంట్స్, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకునేందుకు 2000 పెద్ద విగ్రహాలను తయారు చేయించారు. భక్తుల డిమాండ్, సూచనల సలహాల మేరకు 6 ఇంచెల నుంచి 7 ఏడుగుల ఎత్తు ఉన్న విగ్రహాలను తయారు చేసి సహజ రంగులైన పసుపు, కుంకుమ, గంధం, కాటుక ఇతరత్రా ఔషధ గుణాలు ఉన్న వాటితో ఆకర్షణీయంగా ఉండేలా చేశారు. జై గణేష్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మేడ్చల్, బౌరంపేట్‌లో తయారీ కేంద్రాలను నెలకొల్పారు. ఏపీలోని విజయవాడ కొండపల్లి, వీరవల్లి ప్రాంతాల్లో కుమ్మర్ల చేత మట్టి గణపయ్యలను తయారు చేయిస్తున్నారు. భక్తుల ఇష్టాలను పరిగణలోకి తీసుకుని వివిధ రూపాల్లో ఆకర్షణీయంగా ఉండేలా మహారాజ, బొండం, తలపాగా, దగుడు, కిరీటం, రాట్, చక్రం, కమల్, శంకర్ రూపాల్లో మట్టి గణనాథులు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు సిద్ధం చేశారు.



మట్టితో రూపొందించిన గణపతి విగ్రహం

రెండు చోట్ల విగ్రహాల డెలివరీ..

పండుగ సమయంలో విగ్రహాల డెలివరీ మాత్రం జేఎన్‌టీయూ టూ ప్రగతినగర్ రోడ్డులోని హెచ్ఎంటీహిల్స్ కమ్యూనిటీ హాల్, వసంతనగర్ ఆనుకొని ఉన్న భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లోని ప్లాట్ నంబర్ 624లో బుకింగ్ చేసుకున్న వారు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం



నిజమైన భక్తి అంటే ధర్మాన్ని నిలబెట్టి, ప్రకృతిని రక్షించడమే. ధర్మ సింధు, పురాణాల ప్రకారం వినాయక విగ్రహం మట్టితోనే చేయాలి. పూజ అనంతరం పంచభూతాలలో కలిసిపోవాలి. ఇదే పవిత్రత. మట్టి విగ్రహాలు సులభంగా నీటిలో కరిగిపోతాయి. పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదు. పర్యావరణ పరిరక్షణే మా లక్ష్యం. చేతి వృత్తులు కలిగిన కుమ్మరులకు ఉపాధి కల్పించడం, నగర వాసులకు మట్టి విగ్రహాలను పూజించేలా అవగాహన తీసుకు రావడం కోసం చేసే ప్రయత్నానికి భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

- మెడెపూడి విజయ భాస్కర్, కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్

పది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి



మట్టి గణపతులను తయారు చేయించడంపై పది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. ఇవి కాకుండా మరో 50 మంది కార్మికులకు తొమ్మిది నెలల పాటు పని కల్పిస్తున్నాం. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి బ్యాంకుల ద్వారా లోన్లు, సబ్సిడీలు ఇస్తే మరింత విస్తరించి తక్కువ ధరలకే నగర వాసులకు మట్టి గణపయ్యలను తయారు చేసి ఇస్తాం. రోటరీ క్లబ్ మాకు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల ఏపీ, తెలంగాణలో ఆర్డర్లపై తయారు చేసి డెలివరీ చేస్తున్నాం. నగర ప్రజలు అడిగిన రూపాల్లో తయారు చేసి ఇస్తున్నందుకు ప్రశంసలు అందుకుంటున్నాం.

- విజయ్, జై గణేష్ ఆర్ట్స్ నిర్వాహకులు

బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజల్లోకి వెళ్లాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని, ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్‌లు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలకులు మౌలిక వసతుల కల్పనలో విఫలం చెందారని మండిపడ్డారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేని స్థితిలో పాలకులు ఉన్నారని, బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను కూడా ముందుకు సాగనివ్వడం లేదన్నారు. కార్పొరేటర్‌లు తమ డివిజన్‌లలో పాదయాత్రలు చేసి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్‌అరోరా, కార్పొరేటర్‌లు ముద్దం నరసింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణరావు, మహేశ్వరి శ్రీహరి, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.



కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఆదర్శవంతమైన డివిజన్‌గా హైదర్‌నగర్

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్‌లో ఆయన పర్యటించి సమస్యలు పరిశీలించారు. అనంతరం కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, సమస్యలపై కాలనీ వాసులు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిత్యనగర్‌లో సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, హైదర్‌నగర్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



ఆదిత్యనగర్‌లో సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కృష్ణచైతన్యరెడ్డిని సత్కరిస్తున్న బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, పోలీసు అధికారులు



కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులది కీలక పాత్ర

బాలానగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసు శాఖ అత్యంత కీలకమైనదని మోటివేటర్ కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. శనివారం హెచ్ఏఎల్‌లో బాలానగర్ డివిజన్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు పరేడ్ నిర్వహించారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోటివేషన్ ప్రోగ్రాంకు ఆయన హాజరై తన ప్రసంగంతో పోలీసులను చైతన్య పరిచారు. అనంతరం ఏసీపీ నరేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలతో ఫ్రెండ్లీగా వ్యవరిస్తూ సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారి ఆటకట్టించాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అంటే బాధ్యతతో, టెన్షన్‌తో కూడుకున్నదని, తమ ఆరోగ్యం పట్ల కూడా పోలీసులు శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహరాజు, జీడిమెట్ల, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి



సీఐ నర్సింహరాజు

బాలానగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేస్తున్న భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు సూచించారు. వేడుకల కోసం శాశ్వత మండపాలను నిర్మించరాదని, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. భక్తుల రద్దీ, పెనుగాలి, భారీ వర్షాలకు తట్టుకునే విధంగా నిర్మాణం చేయాలన్నారు. గణేష్ మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, వారి పేర్లు, ఫోన్ నంబర్లు నమోదు చేయాలని సూచించారు. మండపాల వద్ద మండే వస్తువులు, అగ్ని కారక పదార్థాలు ఉంచరాదని, మండపాల వద్ద జూదం, ఇతర చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నిర్వహించరాదని హెచ్చరించారు. సౌండ్ బాక్సులు, డిజే సౌండ్లకు అనుమతి లేదని ఆయన పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు మాత్రమే భక్తి గీతాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



బతుకమ్మ కుంటను పరిశీలించి ఏఈ రాధాకృష్ణకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బతుకమ్మ కుంటను సుందరీకరించాలి

ఫతేనగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ శివాలయం రోడ్డులోని మల్లికార్జున స్వామి ఆలయం పక్కన(వాల్మీకి నగర్) ఉన్న బతుకమ్మ కుంటను కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శనివారం డివిజన్ ఏఈ రాధాకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు, శరన్నవరాత్రి, బతుకమ్మ వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బతుకమ్మ కుంట సుందరీకరణకు అంచనాలు సిద్ధం చేయాలని ఏఈకి సూచించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 41, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 55, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 85, క్యారెట్ 47, గోబి పువ్వు 20, దొండకాయ 40, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 15, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 4-5, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 115, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆకాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఫతేనగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ హరిహరక్షేత్రంలో ఆలయ పాలకమండలి చైర్మన్ నాగిరెడ్డి, అర్బన్ బయో డైవర్సిటీ కార్యనిర్వహణ అధికారి విజయరాణి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం కారణంగా వాతావరణ సమతుల్యత లోపించి జీవజాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రతి పౌరుడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టి కాలుష్య నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.



టగ్ ఆఫ్ వార్ క్రీడాకారులు

'టగ్ ఆఫ్ వార్' జట్టుకు కెప్టెన్‌గా అనూష

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ టగ్ ఆఫ్ వార్ చాంపియన్‌షిప్ పోటీలకు రిషి కళాశాల విద్యార్థులు తొమ్మిది మంది ఎంపికయ్యారు. మహారాష్ట్రలో జరుగుతున్న ఈ పోటీల్లో పాల్గొనే జట్టుకు రిషి విద్యా సంస్థల విద్యార్థిని అనూషను కెప్టెన్‌గా నియమించారు. కాగా, పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను రిషి కళాశాల చైర్మన్ జిలానీ, కార్యదర్శి రాజశ్రీ, డైరెక్టర్ మాధవిలత, ప్రిన్సిపాల్ కిరణ్ అభినందించారు.



కార్యక్రమానికి హాజరైన భక్తులు

వినాయక వైభవంపై చాగంటి కోటేశ్వరరావు ప్రసంగం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించే వినాయక వైభవంపై చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలు శనివారం ప్రారంభమయ్యాయి. తన ఆహ్వానం మేరకు వచ్చిన చాగంటికి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినాయక వైభవం గురించి చాగంటి విపులంగా వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నేడు బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మియాపూర్‌లోని నరేన్‌గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తెలిపారు. వివేకానందనగర్‌లో శనివారం పార్టీ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. జనాభా పెరగడంతో గతంలో వేసిన డ్రైనేజీ లైను సరిపోక సమస్య వస్తుందని, పెద్దలైన్ నిర్మాణం కోసం అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కొత్తలైను వేయడం ద్వారా వరద నీరు, డ్రైనేజీ నీరు రోడ్డుపైకి, ఇళ్లలోకి రాదన్నారు. కార్యక్రమంలో స్థానికులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.



సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సుధాకర్‌రెడ్డి మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు

● సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీలకు తీరని లోటని కూకట్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుధాకర్‌రెడ్డి జీవితాంతం కూలీలు, కర్షకులు, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో మనోచారి, రాజుగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎర్రబెల్లి సతీష్‌రావు

డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో కొన్ని నెలలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతూ రోడ్లమీద ప్రవహించడంతో తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కాలనీలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ.. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. రోడ్డుపై మురుగు, దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రీతి, ఫజల్, ఫరీదాబేగం, లక్ష్మి, రాములుగౌడ్, మాధవరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఆర్ ఫౌండేషన్ సభ్యులు

చండ్ర రాజేశ్వరరావుకు నివాళి

మియాపూర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కార్మిక, పీడిత, కర్షక హక్కులను కాపాడేందుకు చండ్ర రాజేశ్వరావు తుది శ్వాస వరకు కృషి చేశారని చండ్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సీఆర్ ఫౌండేషన్) కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. సీఆర్ ఫౌండేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఆర్ ఫౌండేషన్ గౌరవ సలహాదారుగా కొనసాగుతున్న రాజేశ్వరరావు మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చెన్నకేశవరావు, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోష్యభట్ల కల్పన, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ మండవ గోపీచంద్, తమ్మారెడ్డి తాన్య పాల్గొన్నారు.

బతుకమ్మ కుంటను సుందరీకరించాలి

● కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ శివాలయం రోడ్డులోని మల్లికార్జున స్వామి ఆలయం పక్కన(వాల్మీకి నగర్) ఉన్న బతుకమ్మ కుంటను కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శనివారం డివిజన్ ఏఈ రాధాకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు, శరన్నవరాత్రి, బతుకమ్మ వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బతుకమ్మ కుంట సుందరీకరణకు అంచనాలు సిద్ధం చేయాలని ఆయన ఏఈకి సూచించారు.

మట్టి గణపతే.. మహా గణపతి..!

మట్టి గణపతులను పూజించడంపై రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన

తక్కువ ధరకే విగ్రహాలను విక్రయిస్తున్న నిర్వాహకులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి వేడుకలు చేసుకుందాం చలువ మట్టితో అంటూ రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు భాగ్యనగర ప్రజల్లో మార్పు తీసుకొచ్చారు. తొలిసారి 2011లో పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) దగ్గర 2000 విగ్రహాలను కొనుగోలు చేసి ఒక్కొక్క విగ్రహం రూ.10కే భక్తులకు విక్రయించారు. ఆ తర్వాత ఏడాది నుంచి 2024 వరకు 1.25లక్షల విగ్రహాలను కుమ్మరుల చేత తయారు చేయించి లాభాపేక్ష లేకుండా రోటర్లీ క్లబ్ ప్రతినిధులు భక్తులకు మట్టి గణపయ్యలను అందజేశారు. ఈ ఏడాది 2025లో మాత్రం అపార్ట్‌మెంట్స్, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో మట్టి గణపయ్యలను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.



మట్టితో రూపొందించిన గణపతి విగ్రహం

మట్టి గణపతులపై విస్తృత అవగాహన

పర్యావరణ పరిరక్షణ-మనందరి బాధ్యత! గంగ కన్నీరు పెడితే గణపతికి బాధ కాదా! అనే అంశాలను పిల్లలు, ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిగేలా చేశారు. 2012లో తయారీ ధరలకే భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీని ప్రారంభించారు. ఈ ఏడాది రూ.35 నుంచి రూ.25,000 వరకు ఉన్న విగ్రహాలను తయారు చేసి భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది చిన్నవి 35వేలు చేయించగా.. ప్రధానంగా అపార్ట్‌మెంట్స్, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకునేందుకు 2000 పెద్ద విగ్రహాలను తయారు చేయించారు. భక్తుల డిమాండ్, సూచనలు, సలహాల మేరకు 6 ఇంచెల నుంచి 7 ఏడుగుల ఎత్తు ఉన్న విగ్రహాలను తయారు చేసి సహజ రంగులైన పసుపు, కుంకుమ, గంధం, కాటుక ఇతరత్రా ఔషధ గుణాలు ఉన్న వాటితో ఆకర్షణీయంగా ఉండేలా చేశారు. జై గణేష్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మేడ్చల్, బౌరంపేట్‌లో తయారీ కేంద్రాలను నెలకొల్పారు. ఏపీలోని విజయవాడ కొండపల్లి, వీరవల్లి ప్రాంతాల్లో కుమ్మర్లు చేత మట్టి గణపయ్యలను తయారు చేయిస్తున్నారు. భక్తుల ఇష్టాలను పరిగణలోకి తీసుకుని వివిధ రూపాల్లో ఆకర్షణీయంగా ఉండేలా మహారాజ, బొండం, తలపాగా, దగుడు, కిరీటం, రాట్, చక్రం, కమల్, శంకర్ రూపాల్లో మట్టి గణనాథులు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు సిద్ధం చేశారు.

రెండు చోట్ల విగ్రహాల డెలివరీ..

పండుగ సమయంలో విగ్రహాల డెలివరీ మాత్రం జేఎన్‌టీయూ టూ ప్రగతినగర్ రోడ్డులోని హెచ్ఎంటీహిల్స్ కమ్యూనిటీ హాల్, వసంతనగర్ ఆనుకొని ఉన్న భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లోని ప్లాట్ నంబర్ 624లో బుకింగ్ చేసుకున్న వారు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం



నిజమైన భక్తి అంటే ధర్మాన్ని నిలబెట్టి, ప్రకృతిని రక్షించడమే. ధర్మ సింధు, పురాణాల ప్రకారం వినాయక విగ్రహం మట్టితోనే చేయాలి. పూజ అనంతరం పంచభూతాలలో కలిసిపోవాలి. ఇదే పవిత్రత. మట్టి విగ్రహాలు సులభంగా నీటిలో కరిగిపోతాయి. పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదు. పర్యావరణ పరిరక్షణే మా లక్ష్యం. చేతి వృత్తులు కలిగిన కుమ్మరులకు ఉపాధి కల్పించడం, నగర వాసులకు మట్టి విగ్రహాలను పూజించేలా అవగాహన తీసుకురావడం కోసం చేసే ప్రయత్నానికి భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

- మెడెపూడి విజయ భాస్కర్, కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్

పది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి



మట్టి గణపతులను తయారు చేయించడంపై పది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. ఇవి కాకుండా మరో 50 మంది కార్మికులకు తొమ్మిది నెలల పాటు పని కల్పిస్తున్నాం. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి బ్యాంకుల ద్వారా లోన్లు, సబ్సీడీలు ఇస్తే మరింత విస్తరించి తక్కువ ధరలకే నగర వాసులకు మట్టి గణపయ్యలను తయారు చేసి ఇస్తాం. రోటరీ క్లబ్ మాకు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల ఏపీ, తెలంగాణలో ఆర్డర్లపై తయారు చేసి డెలివరీ చేస్తున్నాం. నగర ప్రజలు అడిగిన రూపాల్లో తయారు చేసి ఇస్తున్నందుకు ప్రశంసలు అందుకుంటున్నాం.

- విజయ్, జై గణేష్ ఆర్ట్స్ నిర్వాహకుడు

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

● ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ రామ్‌నరేష్‌నగర్ కాలనీ అలీతలాబ్ చెరువు డ్రైనేజీ వాటర్‌తో కలుషితమవుతుందని, చెత్తాచెదారంతో దుర్గంధంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, నాయకులతో కలిసి అలీతలాబ్ చెరువును పరిశీలించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూశామని, త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. అనంతరం గుంతలమయంగా మారిన నిజాంపేట రోడ్డును ఆయన పరిశీలించారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ పేర్కొన్నారు. రాంనరేష్‌నగర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీని కలిసి ఎన్నో ఏళ్ల నుంచి ఇల్లు కట్టుకొని కుటుంబాలను పోషించుకుంటామని, ప్రస్తుతం ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌లు ఆపివేసిందని న్యాయం చేయాలని కోరారు.



చెరువును పరిశీలించి మొక్కలు నాటుతున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్‌యాదవ్

మట్టిగణపతి విగ్రహాల పంపిణీ..

గచ్చిబౌలి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): వినాయకచవితిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో మట్టిగణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

సమస్య పరిష్కరించాలని వినతి..

భెల్‌కాలనీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీ నుంచి టౌన్‌షిప్‌కు వెళ్లే ఎస్‌బీఐ ప్రధాన రహదారిని మూసివేయడంతో విద్యార్థులు, జనరల్ ఆసుపత్రికి వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డిని కోరారు. ఎంఐజీకాలనీలోని రామాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీని కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, మాజీ సొసైటీ డైరెక్టర్లు, కాలనీవాసులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీహెచ్ఈఎల్ సీఎండీ, యూనిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

ఆదర్శవంతమైన డివిజన్‌గా హైదర్‌నగర్

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్‌లో ఆయన పర్యటించి సమస్యలు పరిశీలించారు. అనంతరం కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనులు, సమస్యలపై కాలనీ వాసులు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిత్యనగర్‌లో సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, హైదర్‌నగర్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



ఆదిత్యనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నాలాను తలపిస్తున్న రహదారి

చందానగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పోచమ్మ దేవాలయం నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు వెళ్లే రహదారిలో మురుగునీరు ఏరులా పారుతోంది. ఎగువ ప్రాంతాలైన శాంతినగర్, రాజీవ్‌నగర్ హుడాకాలనీ, ఇందిర నగర్ కాలనీలలో నుంచి వచ్చే మురుగునీరు అనసూయ సదన్ వెనుక ప్రధాన నాలాలో కలుస్తుంది. ఇక్కడి నుంచి భెల్ చౌరస్తా వరకు నాలా ఇరుకుగా ఉండడం, ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో కాలువను తలపించేలా రోడ్డుపై మురుగు నీరు పరుగుతీస్తుంది. ఈ మార్గం పొడవునా వ్యాపార దుకాణాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. వివిధ కాలనీల నుంచి వ్యాపార కార్యకలాపాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డుపై కాలినడకన వచ్చే వారు నానా అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు చెత్తాచెదారం కుప్పలుగా ఉండడంతో దుర్వాసనను భరించలేకపోతున్నామని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగు

బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజల్లోకి వెళ్లాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని, ప్రజల సమస్యలు తెలసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్‌లు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలకులు మౌలిక వసతుల కల్పనలో విఫలం చెందారని మండిపడ్డారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేని స్థితిలో పాలకులు ఉన్నారని, బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను కూడా ముందుకు సాగనివ్వడం లేదన్నారు. కార్పొరేటర్‌లు తమ డివిజన్‌లలో పాదయాత్రలు చేసి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్‌లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణరావు, మహేశ్వరి శ్రీహరి, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నేడు బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం

రాయదుర్గం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం మియాపూర్ నరేన్‌గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి తారకరామారావు, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

కేఎల్‌హెచ్‌లో సుస్థిరాభివృద్ధిపై సదస్సు

రాయదుర్గం, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో ఫైనాన్స్ ఫిన్‌టెక్ సదస్సు.. సుస్థిర అభివృద్ధికి డిస్రప్టివ్ ఇన్నోవేషన్ శీర్షికతో సదస్సును కొండాపూర్‌లోని క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖులు, నిపుణులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డిజిటల్ యుగంలో ఫైనాన్స్ భవిష్యత్‌పై చర్చించారు. ఇమార్టిక్ లెర్నింగ్ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో ప్రధాన ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, విద్యార్థులు, పరిశ్రమల మధ్య చురుకైన చర్చలు జరిగాయి. ఆర్థిక సాంకేతికతలో ఆవిష్కరణలు, ఫైనాన్స్, ఫిన్‌టెక్‌లో నూతన ఒరవడి, మెరుగైన, సమ్మిళిత, సుస్థితమైన భవిష్యత్ దిశగా అనే ప్రధాన అంశం చుట్టూ చర్చలు జరిగాయి. ఈ సదస్సులో ప్రోఫిన్‌టెక్ వ్యవస్థాపకుడు రవి టన్నూరు, ఫాక్ట్‌కలాబ్ సహ వ్యవస్థాపకుడు అరర్డీ, టెక్ మహీంద్రా ఐబీయూ హెడ్ వినోద్‌రెడ్డి, యునైటెడ్ హెల్త్‌గ్రూప్ అసోసియేట్ డైరెక్టర్ యుగ్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

హైటెక్ సిటీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా శనివారం బీహెచ్ఈఎల్ సాయికృష్ణ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు భార్గవి, లహరి అక్కాచెల్లెళ్ల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. నాట్యగురువు ఉదయ్‌శ్రీ నేతృత్వంలో సుమారు 30 మంది నృత్యకారిణులు భరత నాట్య ప్రదర్శనతో అబ్బురపరిచారు. గణపతి తాళం, పుష్పాంజలి, శ్రీవిఘ్నరాజం భజే, కాలభైరవాష్టకం, గరుడ గమన, అచ్చుతం, కేశవం, రామాష్టకం పలు అంశాలను ప్రదర్శించి మెప్పించారు. తూముకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి వారిని అభినందించారు.



భరతనాట్య ప్రదర్శనలో భార్గవి, లహరి



5కే రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

హైటెక్స్‌లో 5కే రన్

హైటెక్ సిటీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ 2025 14వ ఎడిషన్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు ఆధ్వర్యంలో హైటెక్స్‌లో శనివారం ఉదయం 5కే కర్టెన్ రైజర్ పరుగు నిర్వహించారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ తొలిసారిగా ఇనిస్టిట్యూషనలైజ్ రన్నింగ్ నిర్వహించింది. ఇందులో సుమారు 8 వేల మంది పాల్గొన్నారు. ఎన్ఎండీసీ టెక్నికల్ డైరెక్టర్ వినయ్ కుమార్, శ్రీపాద్ షిండే పాల్గొన్నారు.

నేడు రన్నింగ్ ఫెస్టివల్..

ఆదివారం ఉదయం 4.30 గంటల నుంచి నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో రన్నింగ్ ఫెస్టివల్ ఫుల్ మారథాన్, 5.30 గంటలకు హాఫ్ మారథాన్ జరుగుతుంది. అనంతరం ఉదయం 7 గంటలకు మాదాపూర్ హైటెక్స్‌లో 10కే రన్ ప్రారంభమవుతుంది.

శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర

బాలానగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు శాఖ అత్యంత కీలకమైనదని మోటివేటర్ కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. శనివారం హెచ్ఏఎల్‌లో బాలానగర్ డివిజన్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు పరేడ్ నిర్వహించారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోటివేషన్ ప్రోగ్రాంకు ఆయన హాజరై తన ప్రసంగంతో పోలీసులను చైతన్యపరిచారు. అనంతరం ఏసీపీ నరేశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలతో ఫ్రెండ్లీగా వ్యవహరిస్తూ సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారి ఆటకట్టించాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అంటే బాధ్యతతో, టెన్షన్‌తో కూడుకున్నదని, తమ ఆరోగ్యం పట్ల కూడా పోలీసులు శ్రద్ధ వహించాలన్నారు. బాలానగర్ సీఐ నర్సింహరాజు, జీడిమెట్ల, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

'సురవరం' మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

● సీపీఐ నాయకులు

జీడిమెట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజానాయకుడు, కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. శనివారం జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్‌లో పార్టీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు ఎండీ యూసుఫ్, జిల్లాకార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు ఏసురత్నం, స్వామి, సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో హరినాథ్‌రావు ప్రవీణ్, దుర్గయ్య, నరసింహారెడ్డి, సహదేవరెడ్డి, డప్పు రామస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వెంకటస్వామి తదితరులు

'దివ్యాంగుల మహాగర్జనను జయప్రదం చేయండి'

నిజాంపేట ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట గూడ్స్‌షెడ్డులోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించే దివ్యాంగుల మహాగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వేల్పుగొండ వెంకటస్వామి పిలుపునిచ్చారు. శనివారం నిజాంపేటలో దివ్యాంగులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయినా...దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను సీఎం రేవంత్ రెడ్డి పెంచడం లేదని విమర్శించారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4,016 నుంచి రూ.6 వేలకు పెంచడం కోసం చేపట్టిన ఈ గర్జనకు మందకృష్ణ మాదిగ అండగా ఉన్నారన్నారు. జనం పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



లబ్ధిదారులకు ఎల్‌ఓసీలు అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీల అందజేత

నిజాంపేట, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరైంది. 129 డివిజన్ కళావతినగర్‌కు చెందిన ఎస్.మణెమ్మకు రూ.52,500, 127 డివిజన్ గురుమూర్తినగర్ నివాసి మహ్మద్ ఇసాక్ అహ్మద్‌కు రూ.60 వేలు, బాచుపల్లికి చెందిన సరస్వతికి రూ.60 వేలు మంజూరు కాగా, ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి శనివారం బాచుపల్లి కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, నర్సింగరావు, శ్రీధర్‌రెడ్డి, సంతోష్, భిక్షపతి, కిరణ్, చందు, రహీం, సురేందర్‌రెడ్డి, అన్నపూర్ణ ఉన్నారు.



మహేంద్రనగర్‌లో వర్షం నీటిలో కుళ్లిన చెత్త

కుళ్లిన చెత్త.. దుర్వాసనతో అవస్థలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ మహేంద్రనగర్‌లో వరద నీటితో పాటు చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేణుకాఎల్లమ్మ ఆలయం నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వైపు వెళ్లే చౌరస్తా మహేంద్రనగర్ రోడ్డు పక్కన వర్షం నీరు నిలిచి ఎటూ వెళ్లడం లేదు. ఆ నీటిలో చెత్త కూడా ఉండటంతో కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ నీరు నిల్వకుండా చేయడంతో పాటు ఎవ్వరూ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఎమ్మెల్యే మొక్కలు నాటిన భూమినే కబ్జా చేస్తున్నారు!

● తహసీల్దార్‌కు కార్పొరేటర్ ఫిర్యాదు



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ రావుల శేషగిరి, సాయినాథ్ నేత

గాజులరామారం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): హరిత వనం కింద మొక్కలు నాటిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆరోపించారు. ఈ మేరకు శనివారం వారు కుత్బుల్లాపూర్ తహసీల్దార్ సుజాతకు ఫిర్యాదు చేశారు. గాజులరామారం సర్వే నంబర్ 12లో సుమారు 4 ఎకరాల భూమి కబ్జా అవుతోందని జూలై 16న అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని బడా బాబులుగా చెప్పుకునే కొందరు కబ్జా చేశారని తాము అన్ని ఆధారాలతో గతంలో ఫిర్యాదు చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో హరిత వనం కింద ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, అప్పటి కలెక్టర్ తదితరులు స్కూల్ పిల్లల సమక్షంలో మొక్కలు నాటిన భూమినే కొందరు కబ్జా చేశారని వారు తెలిపారు.

వినాయక వైభవంపై 'చాగంటి' ప్రసంగం



కార్యక్రమానికి హాజరైన భక్తులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించే వినాయక వైభవంపై చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలు శనివారం ప్రారంభమయ్యాయి. తన ఆహ్వానం మేరకు వచ్చిన చాగంటికి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినాయక వైభవం గురించి చాగంటి విపులంగా వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు.

నిమజ్జన కొలనుల పనులు ప్రారంభం

● చెరువుల వద్ద రద్దీ తగ్గించేందుకు

తాత్కాలిక కొలనుల ఏర్పాటు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జన కొలనుల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈనెల 27వ తేదీ నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతుండగా, తొలి రోజున గణేశ్ విగ్రహాల నిమజ్జనాలు ప్రారంభమైనప్పటికీ.. 3,5,9,11వ రోజుల్లో ఎక్కువగా జరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ఆరు చోట్ల నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, చెరువు వద్ద ఉన్న కొలనుల వద్ద రద్దీ తగ్గించడంతో పాటు భక్తులకు దూర భారాన్ని తగ్గించేందుకు 4 ఫీట్ల ఎత్తు గల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు తాత్కాలిక కొలనులను ఏర్పాటు చేస్తున్నారు. కొలను ఏర్పాటుతో పాటు నిమజ్జనాలను పర్యవేక్షించేందు కు ఒక షెడ్డును నిర్మించడంతో పాటు రోడ్లను బాగు చేయిస్తున్నారు.

కుత్బుల్లాపూర్‌లో...

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఎన్నా చెరువులోని కొలను ఒక్కటే ఉండడంతో సర్కిల్ కార్యాలయం పక్కనే ఉన్న హెచ్‌ఎంటీ ఖాళీ స్థలంలో తాత్కాలిక కొలను నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కొలను ఏర్పాటుకు రూ.5 లక్షలు కేటాయించగా, కాంట్రాక్టర్ శనివారం పనులను ప్రారంభించారు. 35 ఫీట్ల వెడల్పు, 70 ఫీట్ల వెడల్పు, 6 ఫీట్ల లోతులో దీనిని సిద్ధం చేయనున్నారు. అదే విధంగా ఎన్నా చెరువు వద్ద కొలనును శుభ్రం చేసి రంగులు వేయడంతో పాటు రోడ్డును బాగు చేయించి లైటింగ్, లేబర్, ఇతరాత్ర ఏర్పాట్లకు రూ.8 లక్షల నిధులను కేటాయించారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం వద్ద జరుగుతున్న తాత్కాలిక నిమజ్జన కొలను ఏర్పాటు పనులు

గాజులరామారంలో...

ఇలా ఉండగా గాజులరామారం సర్కిల్ పరిధిలో షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్ట వైపు వెళ్లే పైప్‌లైన్ రోడ్డులోని హెచ్‌ఎంటీ స్థలంలో తాత్కాలిక కొలనును ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా సూరారంలోని లింగం చెరువు వద్ద, పరికి చెరువు వద్ద నిమజ్జన కొలనులను ఏర్పాట్లు చేయనున్నారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని నిమజ్జన ఏర్పాట్లకు మొత్తం రూ.32 లక్షలను కేటాయించినట్లు ఈఈ కిష్టప్ప తెలిపారు. నిమజ్జన సమయానికి అన్ని కొలనులను అందుబాటులోకి తెస్తామన్నారు.



జయభేరి పార్కు కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అభివృద్ధి నిరంతర ప్రక్రియ: ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని జయభేరి పార్కు కాలనీలోని బీసీ హోమ్స్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శరవేగంగా కొంపల్లి అభివృద్ధి చెందు తోందని, గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామన్నారు. కొత్తగా ఏర్పాటవుతున్న కాలనీలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన నిరంతరం అవసరమని, త్వరలోనే జయభేరి కాలనీలోని సీసీ రోడ్లు, పార్కు, వీధి దీపాలు, వరద నీటి కాలువలను నిర్మిస్తామన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, డీఈ తిరుపతి, రాజు, వాటర్‌వర్క్స్ డీజీఎం త్రినాథరావు, ఏఈ ప్రవీణ్, శ్రీనివాస్, మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఓక్షిత్ హిల్‌వ్యూ కాలనీ కార్యవర్గం

గాజులరామారం డివిజన్‌లోని ఓక్షిత్ హిల్‌వ్యూ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నూతన అధ్యక్షుడు కృష్ణ గౌడ్, సలహాదారుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాగరాజు, అరుణ కుమారి, ప్రధాన కార్యదర్శి టీవీఎస్ కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కె.శివకుమార్ తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.



టగ్ ఆఫ్ క్రీడాకారులతో కళాశాల యాజమాన్యం

'టగ్ ఆఫ్ వార్' జట్టు కెప్టెన్‌గా అనూష

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ టగ్ ఆఫ్ వార్ చాంపియన్‌షిప్ పోటీలకు రిషి కళాశాల విద్యార్థులు తొమ్మిది మంది ఎంపికయ్యారు. మహారాష్ట్రలో జరుగుతున్న ఈ పోటీల్లో పాల్గొనే జట్టుకు రిషి విద్యా సంస్థల విద్యార్థిని అనూషను కెప్టెన్‌గా నియమించారు. కాగా, పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను రిషి కళాశాల చైర్మన్ జిలానీ, కార్యదర్శి రాజాశ్రీ, డైరెక్టర్ మాధవిలత, ప్రిన్సిపాల్ కిరణ్ అభినందించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



అరవింద్ కుమార్ (ఫైల్)

గాజులరామారం, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): కాంక్రీట్ ఐరన్ పైపు తలపై పడి తీవ్రంగా గాయపడ్డ ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అరవింద్ కుమార్ (22) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి సూరారం గ్రామంలో నివాసం ఉంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆస్పత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న బాలికల హాస్టల్ భవనం వద్ద సూపర్ వైజర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 21న మధ్యాహ్నం తాను పని చేస్తున్న భవనం వద్దకు వచ్చిన అరవింద్ కుమార్ కింద ఫ్లోర్‌లో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తుండగా, 4వ అంతస్తు పైనుంచి కాంక్రీట్ ఐరన్ పైపు జారి అతని తలపై పడింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడే పడి పోయాడు. అక్కడే పని చేస్తున్న కార్మికులు సమీపంలో ఉన్న మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అరవింద్ కుమార్ శనివారం మృతి చెందాడు. మల్లారెడ్డి ఆస్పత్రి యాజమాన్యం, బిల్డింగ్ కాంట్రాక్టర్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేపట్టడం వల్లే అరవింద్ కుమార్ మృతి చెందాడని, అతని సోదరుడు శివకుమార్ సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ మృతి



నగేష్ మృతదేహం

జీడిమెట్ల, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన జగద్గిరిగుట్ట హెచ్‌ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో శనివారం వెలుగు చూసింది. స్థానికుల సమాచారం మేరకు జీడిమెట్ల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి తల్లి జి.నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన జి.నగేష్(35) ఆటో డ్రైవర్. ఇతని భార్య నాలుగేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. వీరికి ముగ్గురు పిల్లలు ఉండగా, అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారు. ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆటోకు మరమ్మతు చేయించాలని నగేష్ ఆటోను తీసుకొని వెళ్లాడు. కాగా, 23వతేదీ ఉదయం 9 గంటలకు జగద్గిరిగుట్ట హెచ్‌ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో ఆటోలో శవమై కనిపించాడు. కాగా, తన కుమారుడిని పథకం ప్రకారం హత్య చేసి ఉంటారని, నిజానిజాలు రాబట్టాలని మృతుడి తల్లి నాగమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కోరింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'విదేశీ వస్తువులను బహిష్కరించాలి'

కూకట్‌పల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): స్వదేశీ వస్తువులను ఆదరిద్దాం.. విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం అంటూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రధాన రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారం స్వదేశీ జాగరణ్ రాష్ట్ర కో-కన్వీనర్ ఈశ్వర్, కూకట్‌పల్లి విభాగ్ సందీప్, రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందన్నారు. ఇతర దేశాల నుంచి వస్తున్న వస్తువులు నాసిరకంగా ఉంటున్నాయని, చైనా, టర్కీ దేశాల నుంచి వస్తున్న వస్తువులను బహిష్కరించాలని కోరారు.

ఎగసిపడుతున్న దుమ్ము, ధూళి

● గండిమైసమ్మ- బాచుపల్లి

రహదారిపై వాహనదారుల పరేషాన్

దుండిగల్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డుపై భారీగా వరద నీరు చేరి, రోడ్లపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రెండు రోజులుగా వర్షం కురవడం ఆగిపోవడంతో రహదారులపై చేరిన ఇసుక, దుమ్ము, ధూళి వాహనాల తాకిడికి రోడ్లపై ఎగురుతోంది. దీంతో వాహనదారులు ఒక చేత్తో కళ్లను మూసుకొని, మరోచేత్తో వాహనాన్ని డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. గండిమైసమ్మ నుంచి బాచుపల్లి వైపు వెళ్లే రహదారి మొత్తం దుమ్ముతో కన్పించడం లేదు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా భారీ వాహనాల వెనుక వెళ్లే వారికి రోడ్డు కన్పించకపోవడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన ఇసుక, దుమ్మును తొలగించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



బాచుపల్లి రోడ్డులో ముక్కు మూసుకుని వెళ్తున్న వాహనదారుడు



బాచుపల్లిలో పొగలా వ్యాపించిన దుమ్ము



బౌరంపేట రోడ్డులో దుమ్ము ముక్కులో చేరకుండా ఒక చేతిని అడ్డుపెట్టుకొని మరో చేత్తో వాహనం నడుపుతున్న యువతి



ఎస్ఆర్ఐ కాలనీ సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం

నిజాంపేట ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాల సందర్భంగా శనివారం ప్రగతినగర్ ఎస్ఆర్ఐ కాలనీలో సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా జగన్ మోహన్‌రావు, ఉపాధ్యక్షుడిగా ఎం.శేషుబాబు, కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి ఎన్.బాలచంద్రుడు, కోశాధికారిగా ఎంవీ రామారావును సభ్యులు ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మాధవరావు, నాగేశ్వరరావు, హన్మంతరావు, ప్రకాష్‌రావు, వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.



దేవస్థానం గేట్‌ను ప్రారంభిస్తున్న శ్రీశైలంగౌడ్

లక్ష్మీనరసింహస్వామి ఆలయం గేట్ ప్రారంభం

షాపూర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలోని నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం గేట్‌ను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అముర ఇంద్రసేనాగుప్తా, ఇంద్రసేనారెడ్డి, చిత్తారమ్మ ఆలయ చైర్మన్ అంతయ్యగౌడ్, శంకర్‌రెడ్డి, పెంటారెడ్డి, బాల్‌రాజ్, కూనా రవీందర్‌గౌడ్, యాదగిరి, శ్రీరాములు, మహేందర్‌రెడ్డి, సాగర్, సంజీవ్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలోని భవ్యాస్ ఆనందం రోడ్డులో నిలిచిన వర్షం నీరు

పది నిమిషాల వర్షం..
రోడ్లన్నీ జలమయం !

నిజాంపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చిన్నపాటి వర్షం కురిసింది. పది నిమిషాల పాటు కురిసిన వర్షానికే నిజాంపేట గ్రామం, బాచుపల్లి ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. నిజాంపేట భవ్యాస్ ఆనందం రోడ్డులో మోకాళ్లలోతు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే, బాచుపల్లిలో కూడా వర్షం నీరు రోడ్లపై నిలిచి పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



చున్నీయే గొడుగుగా...

పారిశుధ్య సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు: డీసీ

జీడిమెట్ల, ఆగస్టు23(ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో పారిశుధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ ఉపకమిషనర్ (డీసీ) వడ్డేపల్లి నర్సింహ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్, అపురూపాకాలనీలలో ఇళ్ల మధ్యలో చెత్తాచెదారం పెరిగిపోయి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని స్థానికులు పలుమార్లు ఉపకమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని డీసీకి తెలిపారు. దీంతో ఆయన శనివారం ఎస్ఆర్‌నాయక్‌లో పర్యటించారు. పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక సిబ్బందిని పెట్టి ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు చారి, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత

షాపూర్‌నగర్, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి) : సూరారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పిప్పాల భాస్కర్ ఓ పేద విద్యార్థికి చేయూత నందించారు. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన వినోద్‌కుమార్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్‌లో ఉంటున్నాడు. ఎంఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేసిన అతను బయోకెమిస్ట్రీలో సీఎస్ఐఆర్ కోర్సు చేయడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పిప్పాల భాస్కర్... వినోద్‌కు అవసరమైన పుస్తాకాలను తెప్పించి శనివారం అందజేశాడు.



ఉషాముళ్లపూడి ఆసుపత్రి ముందు రోడ్డుపై గుంతలు

గుంతలమయంగా ప్రధాన రహదారి

● గాజులరామారంలో రాకపోకలకు జనం అవస్థలు

షాపూర్‌నగర్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలు గాజులరామారం ప్రధాన రహదారిలో గుంతలు పడి ప్రజల రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. ఉషాముళ్లపూడి కార్డియాక్ సెంటర్ ముందు, బొంబాయ్ హోటల్ సమీపంలో రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు పడి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేపట్టడం వల్ల కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లు చిన్నపాటి వర్షానికే గుంతలు పడి తాము అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గుంతలకు మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు.